

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 4 | సంచిక : 11 | సెప్టెంబర్ 17 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





# ఆస్పత్రుల్లో కమీషన్ దందా..!

## ఆర్‌ఎంపీ, పీఎంపీలే కీలకంగా వ్యవహరిస్తున్నారా?

రోగుల రిఫరల్స్ వెనుక భారీ కమిషన్ల ఆరోపణలు

బిల్లుల భారమంతా రోగులపైనే?

మన దునియాలో వరుస కథనాలు.. అధికారుల్లో మాత్రం చలనం ఏది?

చర్యలు ఉంటాయా? ఉండవా?

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**

కామారెడ్డి జిల్లాలో వైద్యం ముసుగులో కమీషన్ దందా సాగుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్‌ఎంపీ, పీఎంపీల ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను రిఫర్ చేయడం, అందుకు ప్రతిఫలంగా కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చిన్న జ్వరం, తలనొప్పి, స్వల్ప గాయాలు వంటి సాధారణ సమస్యలతో ఆర్‌ఎంపీ, పీఎంపీలను ఆశ్రయించే రోగులను అవసరానికి మించి పరీక్షలు, స్కానింగ్‌లు, చికిత్సలు అవసరమంటూ ప్రైవేట్ ఆస్పత్రులకు పంపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ రిఫరల్స్ వెనుక ఆస్పత్రుల యాజమాన్యాలు, రిఫర్ చేసే వ్యక్తుల మధ్య ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

బిల్లు పెరిగే కొద్దీ కమీషన్ పెరుగుతోందా?

కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల బిల్లులో ఒక శాతం మొత్తాన్ని రిఫరల్ కమీషన్‌గా చెల్లిస్తున్నాయన్న సమాచారం ప్రచారంలో ఉంది. కొన్ని చోట్ల నెలవారీ టార్గెట్లు, ముందస్తు చెల్లింపులు కూడా జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారించిన వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. వాస్తవంగా ఎంత శాతం కమీషన్? ఎవరికి చెల్లిస్తున్నారు? ఏ ఆస్పత్రులు ఈ వ్యవహారంలో ఉన్నాయన్న అంశాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది.

కమీషన్ భారం రోగిపైనే?

కమీషన్ల కోసం ఆస్పత్రి బిల్లులు పెంచుతున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అవసరానికి మించి పరీక్షలు, చికిత్సలు లేదా ఆపరేషన్లు సూచిస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ఇలాంటి వ్యవహారాలు నిజమైతే సాధారణ వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు..?

కామారెడ్డి పట్టణంతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, దోమకొండ తదితర ప్రాంతాల్లోనూ ఇలాంటి రిఫరల్ నెట్‌వర్క్‌లు

(మిగతా 2వ పేజీలో..)

## లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

లండన్ లో ఉన్న విజయ్ ని చూసేందుకు వేచిచూసిన వందలాది మంది అభిమానులు

భద్రతా కారణాలతో కార్యక్రమాన్ని రద్దు చేసిన లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు

ఈరోజు భారత్ కు తిరిగి రానున్న విజయ్

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ని చూసేందుకు లండన్‌లోని అత్యంత ఎత్తైన భవనం 'ది షార్డ్' వద్ద నిన్న వందలాది మంది అభిమానులు భారీగా గుమిగూడారు. అయితే, అత్యధిక జనసందోహం కారణంగా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు హెచ్చరించడంతో ఆ కార్యక్రమాన్ని నిర్వాహకులు రద్దు చేశారు. గంటల తరబడి వరుసల్లో వేచి ఉన్న అభిమానులకు ఈ నిర్ణయం తీవ్ర నిరాశను మిగిల్చింది."శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ముందస్తు అనుమతి లభించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి బృందానికి చెందిన ప్రతినిధి మైక్‌లో ప్రకటించారు. "తమిళనాడులో చూసే జనసందోహంతో

(మిగతా 2వ పేజీలో..)



## భారత్‌తో న్యూజిలాండ్ భారీ డీల్.. 95 శాతం ఎగుమతులపై సుంకాల తగ్గింపు!

న్యూజిలాండ్ పార్లమెంట్‌లో ఎఫ్‌టీఏ బిల్లుకు ఆమోదం

57 శాతం ఎగుమతులకు వెంటనే సుంకం మినహాయింపు

పూర్తిస్థాయిలో 95 శాతం ఎగుమతులకు సుంకాల తగ్గింపు

కివీ పరిశ్రమకు 125 మిలియన్ న్యూజిలాండ్ డాలర్ల వరకు ఆదా

ఈ ఏడాది చివర్లో అమల్లోకి ఎఫ్‌టీఏ

భారత్–న్యూజిలాండ్ మధ్య



(మిగతా 2వ పేజీలో..)

## 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు

పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ

గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు

22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి

47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి



(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి భూదందా ఆరోపణలు చేసారు..

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 16**

ధరణి పేరుతో కేసీఆర్ కుటుంబంతో పాటు బీఆర్ఎస్ కీలక నేతలు వేల ఎకరాల భూములను దోచుకున్నారని సీఎం చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుడిగా చెప్పుకునే కేసీఆర్ వేల కోట్లు సంపాదించాడని సీఎం ఎద్దేవా చేశారు. 1950 నుంచి వివాదంలో ఉన్న భూమి.. 2017లో కేసీఆర్ వశమైందని సీఎం వివరించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ భూములపై విచారణకు సీఎం రేవంత్ ఆదేశించారు. సత్యం రామలింగరాజు కంపెనీ భూములే కేటీఆర్?కు బదిలీ అయ్యాయని సీఎం వెల్లడించారు. హరీష్ రావు.. ఫాం హౌస్ రంగనాయక సాగర్ దగ్గర ఉందని.. హరీష్ రావు తన ఫాం హౌస్?కు స్పెషల్?గా రోడ్డు వేయించుకున్నాడని చెప్పారు. 10 ఎకరాల ఇరిగేషన్ భూమిని సుడాకు హరీశ్ బదిలీ చేయించాడని సీఎం రేవంత్ చెప్పారు. 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో కేసీఆర్ ఫ్యామిలీకి

(మిగతా 2వ పేజీలో..)



## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు: శ్రీధర్ బాబు

రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు

రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి భూదందా ఆరోపణలు చేసారు..

**(మొదటి పేజీ తరువాయి)**

440 ఎకరాల భూమి ఉందని సీఎం ప్రకటించారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్?కు రోడ్లు వేయించుకున్నాడని ఆరోపించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫ్యామిలీకి షాబాద్?లో 47 ఎకరాలు ఉన్నాయని సీఎం చెప్పారు. ఇందులో 11.5 ఎకరాల ఇనాం భూములు తీసుకున్నారని.. ఇనాం భూములు జగదీశ్వర్ రెడ్డికి ఎలా పట్టా అయిందని సీఎం రేవంత్ ప్రశ్నించారు. పైలెట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ అసైన్డ్ భూముల్లో ఉందని సీఎం వెల్లడించారు. కిషన్ రెడ్డి సొంతూరు తిమ్మాపూర్?లో కబ్జాలు చేశారని.. తిమ్మాపూర్?లో 77 ఎకరాల భూదాన్ భూమి ఉందని సీఎం చెప్పారు. 77 ఎకరాల భూదాన్ భూమి ప్రైవేట్ వ్యక్తుల పేరు పైకి వెళ్లిందని, అసలు భూదాన్ భూములు ఎలా పట్టా చేశారని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. 77 భూదాన్ భూములపై మాట్లాడితే సబిత తనను విమర్శిస్తోందని.. బహదూర్ పుర, తిమ్మాపూర్ భూములపై విచారణ జరగాలని సీఎం అభిప్రాయపడ్డారు. గోల్డ్ స్టోన్ ప్రసాద్ ఎవరికి బంధువని సీఎం ప్రశ్నించారు. నమస్తే తెలంగాణ ఎండీకి విలువైన కార్లు ఎలా వచ్చాయని విస్మయం వ్యక్తం చేశారు. గోల్డ్ స్టోన్ ప్రసాద్ నుంచి గిఫ్ట్?లు తీసుకుంది మీరు కాదా అని బీఆర్ఎస్?ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బోయిన పల్లి వినోద్, బోయినపల్లి శ్రీనివాస రావు కేసీఆర్ బినామీలు అని సీఎం రేవంత్ ఆరోపించారు. వట్టినాగులపల్లిలో శ్రీనివాసరావు కబ్జాలను బయటపెడతానని సీఎం స్పష్టం చేశారు. భూపాలపల్లిలో 106 ఎకరాల ఫారెస్ట్ భూములు తొలగించి రిజిస్ట్రేషన్ చేశారని సీఎం వివరించారు. గండ్ర వెంకటరమణా పేరుతో 106 ఎకరాల ఫారెస్ట్ భూమి రిజిస్ట్రేషన్ అయి ఉందని చెప్పారు. నెలిమలి గ్రామంలో 13 వందల ఎకరాల భూమి బీఆర్ఎస్ వ్యక్తి పట్టా చేసుకున్నాడని సీఎం బయటపెట్టారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు మారాయని, 8 వేల ఎకరాలు బీఆర్ఎస్ నేతల పేరుపైకి మార్చుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. హరీష్ రావు పేరు మీద 27 ఎకరాలు, ఆయన భార్య పేరు మీద 8 ఎకరాల భూమి ఉందని సీఎం చెప్పారు. కవిత ఫ్యామిలీకి 37 ఎకరాల భూమి ఉందని తెలిపారు. జోగినపల్లి సంతోష్ పేరుతో 53 ఎకరాలు ఉందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సర్వే నంబర్లతో సహా వివరాలను బయటపెట్టారు.

## లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

**(మొదటి పేజీ తరువాయి)**

పోలిస్తే ఇది చాలా తక్కువే అయినప్పటికీ, భద్రత పరంగా పోలీసుల నిర్ణయం సహేతుకమైనదే. కానీ గంటల తరబడి హోటల్ బయట వేచి ఉన్న అభిమానులకు నిరాశ తప్పలేదు" అని ఒక యువ అభిమాని పేర్కొన్నారు.మరోవైపు, తమిళనాడును ఆసియాలోనే అధునాతన తయారీ, సాంకేతిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా విజయ్ నేతృత్వంలోని బృందం బ్రిటన్ పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 12,300 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 9,400 కంటే ఎక్కువ ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయనే అంచనాలు ఉన్నాయి. తన యూకే పర్యటనను ముగించుకుని విజయ్ ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు: శ్రీధర్ బాబు

అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.



## 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు.అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

## భారత్‌తో న్యూజిలాండ్ భారీ డీల్.. 95 శాతం ఎగుమతులపై సుంకాల తగ్గింపు!

**(మొదటి పేజీ తరువాయి)**

వాణిజ్య సంబంధాల్లో కీలక ముందడుగు పడింది. ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అమలుకు అవసరమైన బిల్లును న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 93 మంది ఎంపీలు ఓటేయగా.. 29 మంది వ్యతిరేకించారు.ఒప్పందం అమల్లోకి వచ్చిన వెంటనే న్యూజిలాండ్ నుంచి భారత్‌కు వెళ్లే ఎగుమతుల్లో 57 శాతానికి సుంకం ఉండదు. పూర్తిస్థాయిలో అమలు జరిగితే 95 శాతం ఎగుమతులపై సుంకాలు పూర్తిగా తొలగిపోవడం లేదా భారీగా తగ్గడం జరుగుతుంది. దీంతో భారత మార్కెట్‌లో న్యూజిలాండ్ ఉత్పత్తులకు మరింత అవకాశం దక్కనుంది.కివీ పండ్ల పరిశ్రమకు ఈ ఒప్పందం భారీ ఊరటనివ్వనుంది. వచ్చే ఐదేళ్లలో సుంకాల రూపంలో సుమారు 125 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు ఆదా అవుతాయని అంచనా. సరిహద్దుల్లో సరకుల తనిఖీ, క్లియరెన్స్ ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి.. న్యూజిలాండ్ ఎగుమతిదారులకు పెద్ద మార్కెట్‌గా మారుతోందని ఆ దేశ వాణిజ్య, పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్లే చెప్పారు. ఆహారం, టెక్నాలజీ, విద్య, పర్యాటకం, ప్రొఫెషనల్ సర్వీసెస్‌కు భారత్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను న్యూజిలాండ్ కంపెనీలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇరు దేశాల ఆమోద ప్రక్రియలు పూర్తయిన తర్వాత ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుంది. ఈ ఏడాది చివర్లోనే ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెక్లే చెప్పారు. 2030 నాటికి భారత్-న్యూజిలాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. వెస్ట్‌పాక్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాంక్ ఇటీవల ఇచ్చిన నివేదికలోనూ భారత్ వృద్ధి అవకాశాలను ప్రస్తావించింది. ఎఫ్‌టీఏ వల్ల వచ్చే పదేళ్లలో న్యూజిలాండ్ జీడీపీకి దాదాపు 0.1 శాతం అదనపు వృద్ధి రావచ్చని అంచనా వేసింది.

# ఆస్పత్రుల్లో కమీషన్ దందా..!

**(మొదటి పేజీ తరువాయి)**

ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ఆస్పత్రులకు పెద్ద సంఖ్యలో ఆర్ఎంపీ, పీఎంపీల నెట్‌వర్క్ ఉందన్న ప్రచారం సాగుతోంది.

ఈ ఆరోపణలపై సంబంధిత వైద్యారోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది.

వరుస కథనాలు వచ్చినా.. అధికారుల్లో చలనం ఏది?

ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవహారాలపై మన దునియా గత నెలలో వరుస కథనాలు ప్రచురించినప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ప్రైవేట్ ఆస్పత్రులు, రిఫరల్ వ్యవస్థ, కమీషన్ ఆరోపణలపై అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్వహిస్తే ఏం తేలింది? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఆరోపణలు నిజమేనా?

కమీషన్ దందాకు అడ్డుకట్ట ఎప్పుడు?

అధికార యంత్రాంగం స్పందిస్తుందా?

లేక.. వరుస కథనాలు వచ్చినా చర్యలు శూన్యమేనా?

## భారత్‌పై 100 శాతం సుంకాలు?.. రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా కీలక బిల్లు!

రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అమెరికా సిద్ధమవుతోంది. రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై ఏకంగా 100 శాతం వరకు దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) విధించడానికి వీలు కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో మార్గం సుగమమైంది. 'లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు సంబంధించిన కీలక తీర్మానం మంగళవారం స్వల్ప మెజారిటీతో ఆమోదం పొందింది.ప్రతినిధుల సభలో ఈ తీర్మానానికి అనుకూలంగా 214 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు రిపబ్లికన్లతో కలిసి ఓటు వేయడంతో బిల్లు తుది ఓటింగ్‌కు సిద్ధమైంది. బుధవారం ఈ బిల్లుపై తుది ఓటింగ్ జరగనుంది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా సెనేట్ 86-11 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆమోదించింది. దీంతో ప్రతినిధుల సభలో కూడా ఆమోదం పొందితే, ఇది చట్టంగా మారనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే, రష్యా నుంచి అత్యధికంగా చమురు లేదా సహజవాయువును దిగుమతి చేసుకుంటున్న ఐదు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది.ఈ బిల్లులో ఎక్కడా భారత్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. అయితే, ప్రస్తుతం రష్యా నుంచి అధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల జాబితాలో భారత్ ఉంది. ఈ చట్టం అమల్లోకి వచ్చాక కూడా భారత్ టాప్-5 కొనుగోలుదారుల జాబితాలో కొనసాగితే, ఈ సుంకాల నిబంధన పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉంది. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు కూడా ఈ కేటగిరీలో ఉన్నాయి. అయితే, ఈ సుంకాల నుంచి దేశాలకు మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కూడా ఈ బిల్లు అధ్యక్షుడికి కల్పిస్తోంది.ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్న రష్యా ఇంధన ఆదాయాన్ని దెబ్బతీయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని దీని సమర్థకులు చెబుతున్నారు. మరోవైపు, అధ్యక్షుడికి ఇంత విస్తృతమైన టారిఫ్ అధికారాలు ఇవ్వడంపై కొందరు డెమొక్రాట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు రష్యా నాయకత్వం, ఇంధన రంగం, చమురు రవాణాకు వాడే 'షాడో ఫ్లీట్' నౌకలపై అదనపు ఆంక్షలు విధించడంతో పాటు ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను కూడా పొడిగించనుంది. గురువారం తర్వాత ప్రతినిధుల సభ సమావేశాలు విరామంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లు భవితవ్యం నేడు తేలిపోనుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.20 వేల జరిమానా



చిలకలూరిపేట పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టు తీర్పు చిలకలూరిపేట పట్టణంలో మద్యం సేవించి మోటార్ సైకిళ్లు నడిపిన ఇద్దరిని పట్టణ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో చిలకలూరిపేట సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఇద్దరికీ కలిపి రూ.20 వేల జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 150 దాటిన వారికి ఇకపై జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని న్యాయమూర్తి హెచ్చరించినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు అసెంబ్లీలో 22ఏ భూములపై కీలక చర్చ?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 16**




నిషేధిత భూముల జాబితా అంశంపై రాష్ట్ర ప్రభుత్వం బుధవారం కీలక ప్రకటన చేసే అవకా శాలు ఉన్నాయి ప్రధానంగా అర్బన్ అండ్ సీలింగ్ భూముల్లో నిర్మించిన అపార్ట్మెంట్ సమస్య ల పరిష్కారంపై కీలకంగా దృష్టి పెట్టనున్నారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించనున్నారు అసైన్డ్ భూసమస్య లను పరిష్కరించేం దుకు భూ పరిపాలన ప్రధాన కమిషన్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి,30 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఆదేశించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ అసెంబ్లీలో 22ఏపై జరగనున్న చర్చలో ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేసే అవకా శాలున్నాయి.నేడు పునఃప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధమయ్యేందుకు రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అసెంబ్లీ లో కొనసాగనున్న స్వల్పకాలిక చర్చలో భాగంగా 22-ఏ భూముల అంశంపై సీఎం ప్రసంగించను న్నారు. 22-ఏపై నెల కొన్న ఆరోపణలు, అపోహలపై సభలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా వివరించారు. ఈ చర్చకు కొనసాగిం పుగా ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడనున్నారు. ప్రధానంగా నిషేధిత భూముల జాబితాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శ లపై ముఖ్యమంత్రి గట్టిగా సమాధానమి వ్వనున్నట్లు తెలు స్తోంది.

## ట్రాఫిక్ గణపతిని దర్శించుకున్న ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు!

**మన దునియా,కామారెడ్డి:సెప్టెంబర్ 16**




కామారెడ్డి పట్టణం లోని ఇంద్ర చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ట్రా ఫిక్ వినాయకుడిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలను నిబంధన లకు అనుగుణంగా నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమా న్ని కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వా న్,సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ట్రాఫిక్ గణపతి ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు భద్రతా నిబంధనలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపు కోవాలని అధికారు లు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, డీఎస్పీ మధు

## టాస్క్‌ఫోర్స్ బృందం దాడి అక్రమంగా తరలిస్తున్న 12 పశువులు,వాహనం స్వాధీనం,పరారీలో నిందితుడు

**మన దునియా, సెప్టెంబర్ 16,మంచిర్యాల జిల్లా**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి ప్రాంతంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా 12 పశువులతో పాటు మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో బుధవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న,సిబ్బంది మందమర్రి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా నుంచి జగిత్యాల జిల్లాలోని రాజారాంపల్లె మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. వాహనంలో 8 ఆవులు,4 దూడలు, మొత్తం 12 పశువులు ఉన్నట్లు గుర్తించారు.దీంతో పశువులతో పాటు మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు వాహనాన్ని ఆపిన సమయంలో డ్రైవర్ వారిని గమనించి వాహనం నుంచి దిగి అక్కడి నుంచి పరారయ్యాడు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.స్వాధీనం చేసుకున్న 12 పశువులు, మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

# కేసీఆర్ ఫాంహౌస్ ఏమైనా నీ అబ్బ జాగీరా?

**ఎవరినో యజమానులుగా ప్రకటిస్తే చూస్తూ ఊరుకుంటామా?**

**కేసీఆర్ ఫ్యామిలీపై విషం కక్కిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఏడుగురు సోదరుల భూకబ్జాల నుంచి దృష్టి మళ్లించేందుకే రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్**

**ఫాంహౌస్. భూములపై విచారణ ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యే**

**కేసీఆర్ కష్టార్జితాన్నే కాజేయాలని కుట్ర చేస్తున్నావా?**

**భూబకాసురులుగా మారిన సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి**

**కాంగ్రెస్ కుట్రలను అడ్డుకుంటాం**

**బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి**

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా మన దునియా: ప్రతినిధి: సెప్టెంబర్ 16:-**




రాష్ట్ర శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కేసీఆర్ ఫ్యామిలీపై విషం కక్కడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ రోజు రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలు, అసత్య ఆరోపణలు చూస్తే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నీ గౌరవ సభ స్థాయి నుంచి కౌరవసభ స్థాయికి దిగజార్చినట్లు ప్రజలకు అర్థమైందన్నారు.మాజీ సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించడం ఒక నిఖార్సైన ఉద్యమ కారుల కుటుంబాన్ని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. ఎందుకు కేసీఆర్ ఫ్యామిలీపై కక్ష గట్టావు? అసలు ఎప్పటికీ రాదనుకున్న తెలంగాణ రాష్ట్రం సాధించినందుకా?. తెచ్చిన తెలంగాణ ను పదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం లో దేశంలోనే అగ్రగామిగా నిలిపినందుకా?. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి ఇక నీ ఆటలు సాగవు అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి స్థాయిలో బ్లాక్ మెయిల్ చేయడం సిగ్గుచేటన్నారు.కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎవరిని యజమానులుగా చేస్తామని ప్రకటించడం శోచనీయమని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ అదేమైనా నీ అబ్బ జాగీరా అని నిలదీశారు.కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని చెప్పడం పెద్ద అబద్ధమన్నారు.

కేటీఆర్ ,హరీశ్ రావులకు వందల ఎకరాల భూమి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అనడం కూడా అభ్యంతరకరమన్నారు.-ఏడుగురు సోదరుల భూకబ్జాల నుంచి దృష్టి మళ్లించేందుకే రేవంత్ రెడ్డి ఈ రకమైన డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని ఆయన ఎద్దేవా చేశారు.ఫాంహౌస్. భూములపై విచారణ ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యే అని ఆయన పేర్కొంటూ కేసీఆర్ కష్టార్జితాన్నే కాజేయాలని కుట్ర చేస్తున్నావా? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు భూబకాసురుల అవతారమెత్తి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ కుట్రలను అడ్డుకుంటామని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# ట్యాంక్ బండి పై గణపతి విగ్రహాల నిమజ్జనం నిషేధం?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 16**




హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈసారి గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పూర్తిగా నిషేధిస్తూ జిహెచ్ఎం సి, హైదరాబాద్ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇదివరకు హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వు లకు అనుగుణంగా సాగర తీరాన ఈ హెచ్చరిక ఫ్లెక్సీలు బ్యానర్లు వెలిశాయి.. భక్తులకు సమాచారం అందించేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్, జిహెచ్ ఎంసి కమిషనర్ల పేరిట ఈ ఫ్లెక్సీలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేశారు.హైకోర్టు మార్గదర్శ కాలకు అనుగుణంగా అధికారులు నెక్లెస్ రోడ్డు పరిసరాలలో ప్రత్యేక నిమజ్జన ఏర్పాట్లను ముమ్మ రం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనా నికి అనుమతి లేదని ఈ బోర్డుల ద్వారా స్పష్టం చేశారు.నీటిని కాలుష్యం బారి నుంచి కాపాడేం దుకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని అధికారు లు నిర్ణయించారు.

**నెక్లెస్ రోడ్డులో ప్రత్యేక ఏర్పాట్లు**

హుస్సేన్ సాగర్ వైపు వచ్చే విగ్రహాలను అప్పర్ ట్యాంక్ బండ్ వైపునకు వెళ్లకుండా నిరోధించేందుకు అధికారులు నెక్లెస్ రోడ్డు తీరం వెంబడి మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన ప్రక్రియను సులభతరం చేయడా నికి ఈ ప్రాంతంలో మరిన్ని క్రేన్లు, ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌లను ఏర్పాటు చేస్తున్నా రు. విగ్రహాల నిమజ్జ నానికి వచ్చే నిర్వాహ కులు ఎకో-ఫ్రెండ్లీ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సెప్టెంబర్ 17 సెమినార్‌ను విజయవంతం చేయాలి

**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్ర -- వక్రీకరణలపై సెమినార్**

**షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సెప్టెంబర్ 17న సాయంత్రం 4:30 గంటలకు**

**టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటప్ప వక్తలుగా హాజరు**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 16**

"తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం -- వాస్తవ చరిత్ర, వక్రీకరణలు" అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సెమినార్‌లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటప్ప వక్తలుగా పాల్గొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్ర, దాని నేపథ్యం, పోరాట లక్ష్యాలు, చరిత్రపై జరుగుతున్న భిన్న వ్యాఖ్యానాల గురించి ప్రసంగించనున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన మహత్తర ప్రజా పోరాటమని నిర్వాహకులు పేర్కొన్నారు. నాటి జమీందారులు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలు, రైతులు సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. ఆ పోరాటంలో అమరులైన ప్రజల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వాస్తవ చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కే. వెంకటయ్య, ఎన్. నర్సిములు, జేవీవీ నాయకులు వెంకటరమణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి. కరుణాకర్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె. లక్ష్మీదేవమ్మ, బిజిలి సత్యం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వలిగే కృష్ణ, మండల కోశాధికారి మహేష్, కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఏ. వినీత్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొననున్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సెప్టెంబర్ 17న జరిగే సెమినార్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు..



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# టేకు చెట్లు నరికివేత కేసులో సొంపల్లి సర్పంచ్ భర్తకు జరిమానా

**నిజామాబాద్ జిల్లాలో చర్చనీయంగా మారింది.**

**ఎలాంటి అనుమతి, నోటీసు ఇవ్వకుండా టేకు చెట్లకు జేసీబీతో తొలగింపజేసిన కేసులో డిచ్?పల్లి మండలం సొంపల్లి సర్పంచ్ సంధ్య భర్తకు అటవీశాఖ అధికారులు జరిమానా విధించారు.**

**నిజామాబాద్ జిల్లా,మన దునియా ప్రతినిధి:**



డిచ్‌పల్లి: టేక్ ట్రీ కటింగ్ ఫైన్ ఎలాంటి అనుమతి, నోటీసు ఇవ్వకుండా టేకు చెట్లకు జేసీబీతో తొలగింపజేసిన కేసులో డిచ్?పల్లి మండలం సొంపల్లి సర్పంచ్ సంధ్య భర్తకు అటవీశాఖ అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన డిచ్‌పల్లి మండలంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

టేక్ ట్రీ కటింగ్ ఫైన్ అసలేం జరిగింది..

సొంపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనుల నిమిత్తం జేసీబీతో తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన అంతరెడ్డి నర్సయ్య తన ఇంటి పక్కన చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న టేకు వనాన్ని తొలగించారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే, గ్రామ సర్పంచ్ భర్త ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో 12టేకు చెట్లను జేసీబీతో తొలగించారని బాధితుడు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

టేక్ ట్రీ కటింగ్ ఫైన్ నేరుగా డీఎఫ్‌వోకు ఫిర్యాదు!

ఏళ్ల తరబడి పెంచుకున్న టేకు చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అంతరెడ్డి నర్సయ్య నేరుగా జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేశాడు. తాను చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న టేకు చెట్లను సర్పంచ్ భర్త మాసూరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో జేసీబీ సహాయంతో తొలగించారని, చెట్లు తొలగించే క్రమంలో తనకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసు ఇవ్వలేదని, ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శిను సంప్రదిస్తే వివరణ ఇవ్వలేదని, వాల్టా చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు అంతరెడ్డి నర్సయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఎఫ్‌వోకు అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఇందల్వాయి ఎఫ్ఆర్‌వో రవి భట్ ఆదేశంతో అటవీ శాఖ రేంజ్, బీట్ అధికారులు సొంపల్లికి వెళ్లి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.

టేక్ ట్రీ కటింగ్ ఫైన్ రూ. 13వేల జరిమానా..!

అనుమతి లేకుండా, వ్యక్తిగతంగా పెంచుకుంటున్న చెట్లను తొలగించడం చట్టరీత్యా నేరమని తేలడంతో.. సొంపల్లి సర్పంచ్ భర్త ప్రశాంత్‌కు రూ.13,325 జరిమానా విధిస్తూ అటవీ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ కేసులో పంచాయతీ కార్యదర్శి పేరును ప్రస్తావించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. చెట్లు తొలగింపు ఘటన జూలై నెలలో జరగడంతో అప్పుడే ఫిర్యాదు చేసినప్పటికీ అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టకుండా తీవ్ర కాలయాపన చేశారని బాధితుడు నర్సయ్య వాపోతున్నాడు. అధికారం ఉంది కదా అని.. గ్రామంలో ఏం చేసినా చెల్లుతుంది' అనుకునే సర్పంచ్ భర్తకు, అటవీ శాఖ విధించిన ఈ జరిమానా ఒక గట్టి హెచ్చరిక అని గ్రామస్తులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు

# యంగ్ ఇండియా' స్కూళ్లను నాణ్యతతో చేపట్టాలి : కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా మన దునియా, ప్రతినిధి**



నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఇంటిగ్రాటెడ్ రెసిడెంటిల్ స్కూల్స్ స్కూల్, వసతి గృహ సముదాయాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోతంగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్నస్కూల్ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు.

యంగ్ ఇండియా స్కూల్స్ అన్ని సౌకర్యాలతో..

అకడమిక్, అడ్మిన్ బ్లాక్?లు, డార్మెటరీ, కిచెన్, డైనింగ్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ గ్రౌండ్, ప్లే గ్రౌండ్, టీచర్స్ క్వార్టర్స్, సెక్యూరిటీ బ్లాక్, పార్కింగ్ తదితర నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల వివరాలు ఆరా తీశారు. మైల్?స్టోన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. నిర్దేశిత సమయం లోపు పనులన్నీ పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

యంగ్ ఇండియా స్కూల్స్ వసతులు కల్పించాలి

ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్?లో సుమారు 2,500 మంది పైచిలుకు విద్యార్థులు, 300మంది వరకు బోధన, బోధనేతర సిబ్బంది ఉంటారని, వీరి అవసరాలకు సరిపడా మంచినీరు, డ్రైనేజీ వంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు, నాణ్యతా లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కొడిచెర్ల ఇసుక క్వారీని సందర్శించారు. క్వారీలో అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?కు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం నిబంధనలను అనుసరిస్తూ ఈ క్వారీ ద్వారా ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా గట్టి నిఘా ఉంచాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీవో విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# కుంగ్ ఫు ఛాంపియన్షిప్ ట్రోఫీని ఆవిష్కరించిన జి ఎం రాధాకృష్ణ

**మన దునియా, సెప్టెంబర్ 16,మంచిర్యాల జిల్లా**




సెప్టెంబర్ 20 తారీకున సోమగూడెం లోని త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో జరగనున్న కుంగు ఫు రాష్ట్రస్థాయి చాంపియన్షిప్ పోటీల ట్రోఫీని ఆవిష్కరించిన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ బుధవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కుంగు ఫు సంఘ సభ్యులు కుందెళ్ల రవి, ప్రసాద్, ఒలంపిక్ కోశాధికారి కనపర్తి రమేష్ మందమర్రి జిఎం ను కలిసి పోటీలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కుంపు రాష్ట్రస్థాయి పోటీల్లో సుమారు 20 నుంచి 25 జిల్లాలు పాల్గొంటాయని సుమారు ఆరు వందల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. సంఘ సభ్యులు జీఎంను శాలువాతో సత్కరించిచారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహిస్తున్నందుకు సంఘం సభ్యులను అభినందించారు. అతి ప్రాచీనమైన కుంగు ఫు మార్షల్ ఆర్ట్ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా బాలబాలికలు ఆత్మ రక్షణ కోసం ఈ విద్యను అభ్యసించాలని తల్లిదండ్రులు తమ పిల్లలను మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడానికి ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతులు లేనందున తరగతులు నిలిపివేత

**విద్యార్థులను ఇంటికి పంపిన ఎంఈఓ కార్యాలయ సిబ్బంది**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలోశ్రీ చైతన్య స్కూల్ 8,9,10 తరగతులకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేనందున జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్ది డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు బుధవారం ఎంఈవో కార్యాలయ సిబ్బంది విద్యార్థులను తక్షణమే ఇంటికి పంపించడం జరిగింది. ఇకపై తరగతులను నిర్వహించరాదని ఆదేశించడమైనది. అనుమతి లేని తరగతులలో తమ పిల్లలను చదివించవద్దని తల్లిదండ్రులకు కూడా తెలియజేయవలే నని మ్యాజమాన్యానికి సూచించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించినచో, పాఠశాల యాజమాన్యంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని ఎంఈఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సింగరేణి సూపర్ బజార్ సిబ్బందికి అభినందనలు తెలియజేసిన ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ



**మన దునియా, సెప్టెంబర్ 16,మంచిర్యాల జిల్లా**

మందమరి ఏరియాలోని జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయంలో సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజుతో పాటు వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జీఎం ఎన్. రాధాకృష్ణ వారిని సత్కరించారు.?ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సూపర్ బజార్ ద్వారా ఇండియన్ ఆయిల్ (ఎల్ పీ జీ) సేవలను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా అందిస్తున్నందుకు ఇండియన్ ఆయిల్ ఎల్ పీ జీ కార్పొరేట్ హెడ్ ఆఫీస్ (హైదరాబాద్) వారు ప్రత్యేకంగా డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజుని సత్కరించి అభినందించినట్లు తెలిపారు. ముఖ్యంగా రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మందమరి, శ్రీరాంపూర్ ప్రాంతాలలో నాణ్యమైన ఎల్‌పీజీ గ్యాస్ సేవలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్న సిబ్బంది కృషిని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సూపర్ బజార్ బ్రాంచ్ మేనేజర్ సుదర్శన్, సూపర్ బజార్ కో-ఆర్డినేటర్ భూపతి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# త్యాగాల తెలంగాణ వాస్తవ గాథ

**మన దునియా హైదరాబాద్ సెప్టెంబర్ 17**

విలీనం, విమోచన కాదు ముమ్మాటికి దురాక్రమణ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 న జరిగింది ఏమిటో నేటికి మెజారిటీ తెలంగాణ ప్రజలకు తెలియదు. ఆనాటి రజాకర్ల, దేశ్ ముఖ్ ల, దొరల ఆగడాలు మాత్రమే సామాన్య ప్రజలకు తెలుసు ఆ క్రమంలోనే 1948 సెప్టెంబర్ 17 న దాడులు జరిగాయని తెలుసు. ఆ రోజు జరిగిందేమిటి? విలీనమా? విమోచనా? విద్రోహమా? దురాక్రమణ నా? అనేది ప్రతి సారి చర్చ జరుగుతూనే ఉంటుంది. ఏడు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చరిత్ర సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా తేల్చి చెప్పింది. ఇంకా చెప్పాలంటే ఆనాటి ఇండియా పాలకవర్గం వల్లబాయి పటేల్ నేతృత్వంలో 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణను దురాక్రమణ చేశారు. చెరపలేని చరిత్రను, గత చారిత్రక సత్యాన్ని వివాదాస్పదం చేసి ప్రజల మన్నలను పొందాలని పాలక, ప్రతిపక్ష పార్టీల నేతలు కుటిల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు పదే పదే మోసపోతుంటారని కామ్రేడ్ లెనిన్ అన్నట్లు... నిజమైన చరిత్ర, ప్రజల త్యాగాలు నేటి తరం ప్రజలకు వివరించనంతకాలం పాలకవర్గాలు చెప్పిందే ప్రజలు నమ్మి మోసపోతారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాలకవర్గం తెలంగాణ ప్రజల త్యాగాలను తక్కువచేస్తుంది. ఆనాడు దురాక్రమణ చేసిన పాలక కాంగ్రెస్ పార్టీ విలీనమని, మత కోణంలో లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి విమోచనని, ప్రజల ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధమున్న కమ్యూనిస్టులు ముమ్మాటికీ విద్రోహమని గత 78 ఏండ్లుగా ప్రచారం చేసుకుంటూనే ఉన్నారు. నిజాం నిరంకుశ పాలనలో దేశ్ ముఖ్ లు, దొరలు, భూస్వాముల పెత్తనం, వెట్టి చాకిరి లాంటి ఆగడాలపై ఎర్రజెండా అండతో ఎదురు తిరిగారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా పంచాయతీలను ఏర్పాటు చేసి దొరల గడీల పాలనను రద్దు చేసింది. ప్రజలు వారి దైనందిన సమస్యలను వారే పరిష్కరించుకునే నాయకత్వాన్ని తయారు చేసుకున్నారు. దొర, పటేల్, పట్వారీ కుటిల వ్యవస్థను అరికట్టి ప్రజల ఏలుబడిని ఎత్తిపట్టి ప్రజాస్వామిక పాలనా సంస్కృతికి జీవం పోశారు. క్రమంగా హైదారాబాద్ రాష్ట్ర ప్రజలు పోరాటాన్ని ఉధృతం చేసి నైజాం పాలనను అంతమొందించే స్థాయికి వచ్చారు. వేలాది మంది మాన ప్రాణాలను దోచుకున్న ఊర్లలోని దొరలే కాదు నిజాం కూడా గద్దె దిగే పరిస్థితిని రైతాంగ పోరాటం కలిగించింది. నలువైపుల నుండి వస్తున్న పోరాట వార్తలు నిజాంను ఉక్కిరి బిక్కిరి చేశాయి. దీన్ని గమనించిన నిజాం పాలకులు ఆనాటి నెహ్రూ ప్రభుత్వంతో కుమ్ముక్కయి "ఆపరేషన్ పోలో" పేరుతో వచ్చిన భారత సైన్యం నిజాం లొంగిపోయిన వెనుదిరిగి వెళ్ళకుండా తెలంగాణ ప్రజలపై దాడులు చేసి లక్షల మంది ప్రజలను చంపి, హింసించి తెలంగాణను దురాక్రమణ చేశారు. నిజాం లొంగిపోయాడని దొంగ మాటలు చెప్పిన పటేల్ ప్రజలపై దారుణమైన హింసకు పాల్పడిన ఖాసీం రజ్వి ని చాటుగా దాటించారు. ఊర్ల నుండి పారిపోయిన దొరలు కాంగ్రెస్ టోపీలతో గ్రామాల్లోకి చేరుకునేలా సైన్యం అండనిచ్చింది. దొరలకు రాజకీయ పదవులు కట్టబెట్టి ప్రజాస్వామిక ప్రతినిధులు అనే రూపాన్ని ఇచ్చి ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రజా పంచాయితీలను కూల్చి ప్రజలను వంచించారు. ప్రజల వైపున పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులను మట్టుపెట్టేందుకు నెహ్రూ సేనలు పూనుకున్నాయి. హైదరాబాద్ రాష్ట్రం మీద నెహ్రూ–పటేల్ సర్కార్ సైనిక చర్య తెలంగాణ చరిత్రలో మాయని మచ్చ. ఆ సైనిక చర్య పురోగమిస్తున్న తెలంగాణ పీడిత ప్రజల విప్లవాన్ని ఊబిలోకి నెట్టింది. నిజాంను లొంగదీసుకోవడానికి వచ్చినట్లు చెపుతున్న సైన్యం అప్పుడప్పుడే భారత జనతా ప్రజాతంత్ర విప్లవానికి దారి చూపిస్తున్న వేగు చుక్కను హతమార్చింది. ఇంతటి దుర్మార్గాన్ని, దురాక్రమణను, విద్రోహాన్ని రాజకీయ పార్టీలు సుదినంగా చిత్రించబోవడం విషాదకరం. హైదరాబాద్ స్టేట్ ఇండియాలో భాగం కానప్పటికి అవకాశవాద పాలనకు అలవాటుపడిన నిజాం పాలకులు మొదటి నుండి బ్రిటిష్ పాలకులతో సన్నిహితంగానే మెదులుకుంటున్నారు. టిప్పు సుల్తాన్ ను హతమార్చడంలో ఇంగ్లీష్ పాలకులతో విద్రోహ బుద్ధితో చేతులు కలిపిన నిజాం పాలకులు 1948 సెప్టెంబర్ 17 న నెహ్రూ ప్రభుత్వంతో చేతులు కలిపి తెలంగాణ ప్రజలను వంచించి, తెలంగాణ పోరాటాన్ని, తెలంగాణ ప్రజల స్వేచ్ఛను హరించివేశారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని ఎదుర్కోలేని నిజాం పాలకులు, తెలంగాణ సంపదపై కన్నేసిన ఆంధ్ర సంపన్నులు, తెలంగాణ మన చేతికి రాకుంటే కమ్యూనిస్ట్ పోరాటాల ద్వారా భవిషత్ లో మన అధికారానికే ముప్పు వాటిల్లుతుందని భావించిన కాంగ్రెస్ లు కలసి సెప్టెంబర్ 17 దాడి చేశారు. ఈ దాడి తాడిత పీడిత ప్రజలపై సామ్రాజ్యవాదులు మూకుమ్మడిగా చేసిన దుర్మార్గపు చర్యగా చరిత్రలో నిలిచిపోయింది. ఇండియాకు స్వాతంత్రం ఇచ్చే క్రమంలో తెలంగాణ లాంటి స్వతంత్ర సంస్థానాలు మా పాలనలో ఎన్నడూ లేవని వారి సంస్కృతి, జీవనం, సామాజిక, ఆర్ధిక స్థితిగతులు వేరని వారికి ఇష్టం లేకుంటే ఆ ప్రాంతాలను మీరు స్వతంత్రంగానే వొదిలెయ్యాలని బ్రిటిష్ పాలకులు చాలా సూటిగా చెప్పారు. దేశంలో అధికారమే పరమవాదిగా స్వాతంత్ర ఉద్యమం చేసిన బ్రాహ్మణీయ శక్తులు అంబేద్కర్ ఉద్యమం వల్ల దళిత ముస్లింల ఐక్యత చూసిన నాయకులు కావాలనే గాంధీని ముందుపెట్టి లార్డ్ మౌంట్ బాటన్ తో రహస్య ఒప్పందం కుదుర్చుకొని ముస్లింలు అధిక జనాభా కలిగిన ప్రాంతాన్ని పాకిస్థాన్ దేశంగా విభజించారు. పాకిస్థాన్ విభజన వల్లనే దేశంలో బ్రాహ్మణ, బనియా వర్గాలకు అధికారం వచ్చింది. బ్రిటిష్ వాళ్ల నుండి బ్రిటిష్ పాలించిన ప్రాంతానికి మాత్రమే స్వాతంత్రం వచ్చింది. హైదరాబాద్, కాశ్మీర్ లాంటి పెద్ద సామంత రాజ్యాలకు ఇది వర్తించదు. బ్రిటిష్ పాలనకన్నా ముందునుండే స్వతంత్రంగా ఉన్న తెలంగాణపై కన్నేసిన కాంగ్రెస్ పాలకులు ఎలాగైనా తెలంగాణను ఆక్రమించుకోవాలని తెలంగాణ పై పోలీసు దాడి చేసి దుర్మార్గానికి ఒడికట్టారు. హైదరాబాద్ సంస్థానంలో పాలన రెండు విధాలుగా సాగింది. ఒకటి నిజాం రాజ్యం ప్రత్యక్ష పాలనలో ఉండే ప్రాంతం ఈ ప్రాంతాన్ని సర్ఫేఖాన్ అనేవారు. రెండోది నిజాం పరోక్ష పాలనలో ఉండే ప్రాంతం. ఈ ప్రాంతం జమీందారులు, దొరలు, భూస్వాములు, దేశ్ ముఖ్ ల ఆధీనంలో ఉండేది. వీరు ఆ ప్రాంతం నుండి శిస్తులు వసూలు చేసి నిజాంకు చెల్లించేవారు. ఆయా ప్రాంతాల్లో పాలన చేసిన జాగీర్ దారులు నిజాం అండతో చేయని దుర్మార్గాలు లేవు. భూస్వాములు, దొరల నిరంకుశత్వం వల్ల 1910 లోనే నిజాం రాజు నిషేధించిన వెట్టి చాకిరి తెలంగాణ పరోక్ష పాలనలో కొనసాగింది. అణగారిన వర్గాల ప్రజలకు ప్రత్యక్ష పాలనలో దొరికిన చట్టపరమైన వెసులుబాట్లు భూస్వాముల పాలనలో లభించలేదు. వెట్టి చాకిరికి, దొరల పీడనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు ఉద్యమానికి ఆనాటి కమ్యూనిస్టులు నాయకత్వం వహించి ప్రజలను సాయుధ పోరాటం వైపు మరలించి గ్రామ గ్రామాన స్వయం రక్షక దళాలను ఏర్పాటు చేసి దొరల, భూస్వాముల ఆగడాలను, దోపిడీని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్ర మహాసభ పేరుతో ప్రారంభమైన భూస్వామ్య వ్యతిరేక రైతాంగ సాయుధ పోరాటం హైదరాబాద్ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసింది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ, ఆర్య సమాజం జమీందార్లకు, భూస్వాములకు వత్తాసు పలికాయి. నిజాం రాజుకు, దొరలకు ఈ సంస్థలు వ్యతిరేకం కాదు. న్యాయమైన హక్కుల కోసం, విముక్తి కొరకు పోరాటం చేస్తున్న అణగారిన వర్గాల ప్రజలకు ఈ సంస్థలు వ్యతిరేకంగా పని చేశాయి. కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన పోరాటం దొరలను తరిమి గడీలను ఆక్రమించుకొని ప్రజారాజ్యం నిర్మించుకున్న ప్రజలను నిజాం ఎదుర్కోలేక పోయాడు. అణగారిన ప్రజలకు, కమ్యూనిస్టులకు వ్యతిరేకమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నిజాంతో కుమ్ముక్కయి తెలంగాణ ప్రజల మీద పోలీసు యాక్షన్ చేసి దురాక్రమణ చేసారు.నెహ్రూ సైన్యం దురాక్రమణ చేసిన తర్వాత ఎవరికి నష్టం జరిగింది? ఎవరికి లాభం జరిగింది? ప్రజల పోరాటాలకు జడిసి పట్టణాలకు పారిపోయిన దొరలు, భూస్వాములు పల్లెలకు వచ్చారు. 1948 వరకు పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టులు చేసిన పోరాటంలో 400 మంది మరణిస్తే దేశానికి స్వాతంత్రం వచ్చి తెలంగాణ దురాక్రమణ జరిగిన 1948 నుండి 1950 వరకు సైన్యం జరిపిన హత్యాకాండలో నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా కర్ణాటక, మరట్వాడ ప్రాంతాల్లో మతం మారిన ఎస్సి, ఎస్టీ, బి.సి లను సుమారు రెండు లక్షల మందిని ఊచ కోత కోసారని, ముస్లింల నెత్తురు కాల్వలుగా పారాయని వీటిపై కేంద్రం నియమించిన పండిట్ సుందర్ లాల్ కమిటీ నిర్ధారించింది. ఉస్మానాబాద్, నాందేడ్, గుల్బర్గా, బీదర్ జిల్లాలు నాలుగింటిలోనే 18 వేల మందికి పైగా హత్యకు గురయ్యారు. మొత్తం సంస్థానంలో 40 వేల వరకు హతులైనట్లు సుందర్ లాల్ నివేదిక పేర్కొనగా ఈ మృతుల సంఖ్య రెండు లక్షలు ఉండవచ్చని ఉద్యమ సంస్థల నివేదికలు చెపుతున్నాయి. పోలీసు యాక్షన్ వల్ల గ్రామాలు వల్లకాడుగా మారాయి. లక్షల మంది హింసించబడ్డారు. రెండు లక్షల మంది కాన్సంట్రేషన్ క్యాంపులో నిర్బంధం అనుభవించారు. ఇల్లందు, ములుగు, నర్సంపేట, పాల్వంచ, కొత్తగూడెం, బూర్గంపాడు తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో వెయ్యికి పైగా ఏజెన్సీ గిరిజన గ్రామాలను తగులబెట్టారు. గిరిజన మృతుల సంఖ్య వెలుగులోకి రాలేదు. ఐదు వేల మంది మహిళలు మిలటరీ అత్యాచారాలకు గురయ్యారు.

నాలుగు వేల మందిని చంపి, రెండు లక్షల మందిని ఊచ కోత కోసి దురాక్రమణ చేసి ప్రజల మాన ప్రాణాలను హరించివేసిన సైనిక చర్యను కాంగ్రెస్ నేతలు విలీనం అంటున్నారు. విలీనమంటే ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగి శాంతియుతంగా జరగాలి. ముస్లింలను ఊచ కోత కోసి, ముస్లిం పాలన పోయి బ్రాహ్మణ పాలన వచ్చినందున ఇది విమోచన అంటుంది బిజెపి. నిజాం రాజు అధికారాలేవి 1956 వరకు తొలిగించలేదు. సైనిక చర్య తర్వాత నిజాం సైన్యం, నెహ్రూ సైన్యం, కాంగ్రెస్ పార్టీ వాలేంటీర్లు ఒక్కటై నరమేధం సాగించాయి. హైదరాబాద్ సర్వోన్నత అధికారిగా, రాజప్రముఖ్ గా నిజాం రాజు విశేష అధికారాలు అనుభవించాడు. ఆయన ఆస్తులు, అధికారాలకు బ్రాహ్మణ పాలకులు రక్షణ కల్పించారు. తెలంగాణ ను ఆంధ్రాలో కలిపే 1956 వరకు నిజాం రాజు చేతిలోనే అధికారం ఉంది. శాంతి భద్రతలు, విదేశాంగ వ్యవహారాలు, రక్షణ ఇండియన్ ప్రభుత్వ పరిధిలో ఉండగా సివిల్, క్రిమినల్, రెవిన్యూ జ్యుడిషియల్ అధికారాలన్నీ పాత పద్దతిలో నిజాం రాజు ఆధీనంలో ఉన్నాయి. ఎవరినుండి ఎవరికి విమోచన వచ్చినట్లు? ప్రజల నుండి నిజాం పాలకులకు విమోచన కలిగింది. ప్రజల నుండి దొరలు, భూస్వాములకు విమోచన కలిగింది. నిజాం నుండి కాంగ్రెస్ పార్టీకి అధికార మార్పిడి జరిగింది. దీన్ని ఎలా విమోచన అంటారో ఉత్సవాలు చేసుకునే బిజెపి చెప్పాలి. కమ్యూనిస్టులు ఇది విద్రోహం అంటున్నారు. ద్రోహం చేయాలంటే ముందు విశ్వాసం కల్పించాలి. ఆ విశ్వాశానికి విరుద్ధంగా వ్యవహరిస్తే అది విద్రోహం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ 1946 నుండి నేటివరకు అలాంటి విశ్వాసం కల్పించలేదు. అది నేరుగా దురాక్రమణకే తెగబడింది. తెలంగాణను ఆంధ్రలో కలపడం కూడా దురాక్రమణనే. అందువల్ల కమ్యూనిస్టులు చెపుతున్నట్లు ఇది విద్రోహ దినం కాదు. సెప్టెంబర్ 17 విషయమై తెలంగాణ ఉద్యమ సమయంలో, తెలంగాణ సాధించిన తర్వాత నుండి ఇప్పటివరకు కిమ్మనకుండా ఉన్న కెసిఆర్ ప్రభుత్వం తన పాలన కాలంలో కొత్త రాగం ఎత్తుకుని సెప్టెంబర్ 17 ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం' గా పాటించి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి లాగా హిందువులను వెనుకేసుకొని రాకుండా కాంగ్రెస్ లాగా ముస్లింలను వెనుకేసుకోకుండా మధ్యస్థంగా కెసిఆర్ వ్యూహాత్మకంగా మెదులున్నాడు కాని తెలంగాణలో వాస్తవంగా జరిగిన మారణ కాండన

చరిత్రను బహిర్గతపరచలేదు. సెప్టెంబర్ 17 న జరిగిన చరిత్ర సాక్షాలు చరిత్రలో లిఖించబడి ఉండగా ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు సెప్టెంబర్ 17 చరిత్రను వారికి అనుకూలంగా వాడుకుంటునన్న వారిలో కెసిఆర్ కూడా చేరాడు. మొత్తంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరో అంశం కనపడడం లేదు.

దేశమంతా బ్రిటిష్ పాలనలో కొంత అభివృద్ధి చెంది, ప్రజలు విద్య నేర్చుకొనగా తెలంగాణ మాత్రం 400 ఏండ్లు నిజాం పాలనలో విద్యకు, అభివృద్ధికి దూరమయ్యారు. పోరాటాలతో తరతరాలు నష్టపోయారు. అలాంటి తెలంగాణను అప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉన్న సీమాంధ్రతో కలపడం వల్ల చాలా నష్టం జరిగింది. ఉద్యోగాలు, ఉన్నత విద్యలో సీట్లు, రాజకీయ అవకాశాలు, వ్యాపారాల్లో అవకాశాలు అన్ని తెలంగాణకు దక్కకుండా పోయాయి. ఇంతటి అన్యాయం జరిగిన తెలంగాణ కోసం ఎలాంటి అభివృద్ధి చేయాలో ఆలోచించాల్సిన రాజకీయ పార్టీలు ప్రతి అంశాన్ని వక్రీకరించి రాజకీయ రంగులు పులిమి ఆటలు ఆడుచున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా తెలంగాణ గోసను, తెలంగాణ చరిత్రను రాజకీయాలకు వాడుకోవడం ఆపి తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు వేయాలి. నిజాం కాలం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన అన్ని రకాల ఉద్యమాల్లో నష్టపోయిన కుటుంబాలను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి అన్ని రకాల సహాయం అందించాలి.

ఏ కోణంలో చూసిన సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజల మీద ఏక పక్ష దాడి తో పాటు దురాక్రమణ జరిగింది. ఈ దురాక్రమణ వల్లే తెలంగాణ ప్రాంతాన్ని బాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో బ్రాహ్మణ పాలకులు ఆంధ్ర రాష్ట్రంలో బలవంతంగా కలిపారు. ఇది రెండో దురాక్రమణ. రెండు సార్లు దురాక్రమణకు గురైన తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత దోపిడీకి గురైనది. కాంగ్రెస్ పార్టీ నైజం తెలుసుకొని వినోభా బావే భూదానోద్యమం ఎవరికి మేలు చేసిందో ప్రజలు ప్రత్యక్షంగా చూసారు. దురాక్రమణలను, దోపిడీ పీడనలను తట్టుకోలేని ప్రజలు మళ్ళీ విప్లవ బాట పట్టారు. నక్సలైట్ల ఉద్యమంలో చేరి దొరల, భూస్వాముల ఆగడాలపై తిరగబడ్డారు. రూపం మార్చి దోపిడీ కొనసాగిస్తున్న భూస్వాముల భూములను పేద ప్రజలు పంచుకొని దొరలను మళ్ళీ గ్రామాల నుండి ప్రారదోలారు. 1995 లో మారోజు వీరన్న నాయకత్వంలో మలిదశ ఉద్యమం మొదలై ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. త్యాగాల పునాదుల మీద రాష్ట్రం సాదించాక మళ్ళీ అదే తంతు పునరావృతమైంది. భూములు వొదిలి వెళ్లిన దొరలు భూస్వాములు గ్రామాల్లోకి వచ్చి అణగారిన వర్గాల ప్రజల నుండి భూములు గుంజుకొని దోపిడీని కొనసాగిస్తున్నారు. తెలంగాణ అణగారిన శ్రామిక వర్గాల విముక్తి కోసం మరో పోరాటం అవసరమని ప్రజల నుండి మరో భలమైన పోరు నినాదం వినిపిస్తుంది.



**...సాయిని నరేందర్**
**న్యాయవాది**
**సామాజిక, రాజకీయ విశ్లేషకులు**
**9701916091**

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి ధరలు..!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 16**

తెలుగు రాష్ట్రాల్లో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. వారం రోజుల క్రితం వరకు కిలో రూ.50గా ఉన్న ఉల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.70 నుంచి రూ.80 వరకు చేరింది.బిరెండు నెలల క్రితం కిలో ఉల్లి ధర సుమారు రూ.20 ఉండగా.. కొద్ది కాలంలోనే ధరలు గణనీయంగా పెరిగాయి.

మలక్‌పేట మార్కెట్‌లో క్వింటాల్ రూ.5,500 వరకు

హైదరాబాద్‌లోని మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి క్వింటాల్ ధర రూ.5,200 నుంచి రూ.5,500 వరకు పలుకుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు మహారాష్ట్ర నుంచి మాత్రమే ఉల్లి సరఫరా అవుతోందని, రోజుకు సుమారు 5,200 నుంచి 6,000 క్వింటాళ్ల వరకు విక్రయాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. మార్కెట్‌కు ఉల్లి రాక తగ్గడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు.

రూ.100కు చేరే అవకాశం?

ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే మరో వారం, పది రోజుల్లో ఉల్లి ధర కిలో రూ.100కు చేరువ కావచ్చని కమీషన్ ఏజెంట్లు అంచనా వేస్తున్నారు. ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొందరు వినియోగదారులు ఉల్లి వాడకాన్ని తగ్గిస్తుండగా.. పానీపూరీ, మిర్చి బజ్జీ వంటి చిరుతిండి వ్యాపారాల్లోనూ ఉల్లి వినియోగాన్ని తగ్గించినట్లు తెలుస్తోంది.

ఉల్లి ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు

పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం బఫర్ స్టాక్‌లో ఉన్న ఉల్లిని మార్కెట్‌లోకి విడుదల చేస్తోంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. ఉల్లి ధరల అంశంపై ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఏపీకి భారీగా ఉల్లిని సరఫరా చేసేందుకు కేంద్రం అంగీకరించిందని పేర్కొన్నారు.

ఏపీలో కిలో రూ.32కే ఉల్లి



కేంద్రం నుంచి వచ్చే ఉల్లిని రాయితీ ధరకు ప్రజలకు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కిలో ఉల్లిని రూ.32కే విక్రయించేందుకు చర్యలు చేపడుతోంది. నగరాల్లోని రైతు బజార్ల ద్వారా రాయితీ ఉల్లిని వినియోగదారులకు అందించనున్నారు.

కొత్త పంట వస్తే ధరలు తగ్గే అవకాశం

ఉల్లి ధరలు వెంటనే తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి రావడానికి 2 నుంచి 3 నెలలు పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కొత్త పంట మార్కెట్‌కు అందుబాటులోకి వస్తే సరఫరా పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉందని వివరిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పొరుగు రాష్ట్రాల్లో ఈసారి ఉల్లి దిగుబడి తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. సాధారణంగా హైదరాబాద్‌కు మహారాష్ట్రలోని నాసిక్, కర్ణాటకతో పాటు తెలంగాణలోని మహబూబ్‌నగర్, ఏపీలోని కర్నూలు ప్రాంతాల నుంచి ఉల్లి సరఫరా అవుతుంది. ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి మాత్రమే ఎక్కువగా సరఫరా జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

వెల్లుల్లి, అల్లం ధరలు కూడా పెరుగుదలబి

ఉల్లితో పాటు ఇతర వంటింటి నిత్యావసరాల ధరలు కూడా పెరుగుతున్నాయి. వెల్లుల్లి కిలో రూ.205, అల్లం కిలో రూ.120 వరకు చేరినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కూరగాయలు, వంటింటి సరుకుల ధరల పెరుగుదల సామాన్యులపై ప్రభావం చూపుతోంది.

## పెద్ద గొల్లగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఐటీడీఏ ఉపసంచాలకులు



**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 16**



వాజేడు మండలంలోని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి ంచు అవసరమైన చర్యలు ఉంటామని ఐటిడిఏ ఏలూరు నాగారం ఉపసంచాలకులు హామీ ఇచ్చారు బుధవారం పాఠశాలను సందర్శించిన ఉపసంచాలకులు పాఠశాల పరిసరాలు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యేకంగా పరిశీలించారు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కొరత తాగునీటి సదుపాయం మరుగుదొడ్ల నిర్వహణ పరిశుభ్రత పాఠశాల పరిష్కార నిర్వహణ పాఠశాల కాపలదారు సదుపాయం సిబ్బంది కొరత క్రీడా సదుపాయం తదితర సమస్యలను ఉపసంహ్యాలకు దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా సామాజిక శాస్త్రం, జీవశాస్త్రం హిందీ గణితం సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరత ఉందని దీనివల్ల విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఏర్పడతాయని వివరించారు దీనిపై స్పందించిన ఉపసంచాలకులు విద్యార్థుల విద్యను ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన ఉపాధ్యాయులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు బాలికల ఆశ్రమ పాఠశాల కావడంతో విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోటాచారకు కాపల గారు సదుపాయం కల్పించాలని కోరారు అలాగే పరిశుభ్రమైన తాగు నీటి మరుగుదొడ్లు నిర్వహ ణ పాఠశాల పరిసరాల శుభ్రత తగిన సిబ్బంది క్రీడా సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా చెరుకూరు సభ్యులు కలిసి పాఠశాల ల్లో సమస్యలపై 8 పత్రం విద్యార్థుల భవిష్యత్తును సమస్యలను సానుకూలంగా పరిశీలించి వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరు గ్రామస్తులు యువత విజ్ఞప్తి సానుకూలంగా స్వీకరించిన ఉపసంచాలకులు పాఠశాలలోనూ పరిశీలించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ గిరిజన విద్యార్థులకు పాటు సురక్షితమైన పరిశుభ్రమైన మరియు అనుకూలమైన విద్యావాతవరణం కల్పించవలసిన అవసరం ఉందని ఆదివాసి నవనిర్మాణ సేన నాయకులు పేర్కొ న్నారు అధికారుల సహకారంతో పాఠశాలలోని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జజ్జరి సాయిబాబు పాయం ఆంజనేయులు యాలం అశోక్ పీర్ల రాంబాబు కోరం మనోజ్ కుమార్ పీర్ల రవిరాజు తదితరులు పాల్గొన్నారు మా బీర్ల రవిరాజు

# తలసేమియా బాధితుల కోసం 47 మంది సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది రక్తదానం






**మన దునియా మంచిర్యాల, సెప్టెంబర్ 15:**

జైపూర్ :తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు సింగరేణి ఎస్ టి పి పి జైపూర్‌లో మంగళవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కు చెందిన 47 మంది సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ముఖ్యంగా తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్తం అవసరమవుతుందని తెలిపారు. సమయానికి రక్తం అందకపోతే బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు.మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం ద్వారా ఉత్తర తెలంగాణలోని సుమారు 10 జిల్లాలకు చెందిన 800 మంది తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు నిరంతరం రక్తం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను కొనసాగించేందుకు నిరంతర రక్త సేకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల దాతకు ఎలాంటి హాని కలగదని, ఆరోగ్యంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం మరొకరి జీవితానికి ఆశాకిరణంగా మారుతుందని అన్నారు.ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కోరారు. రక్త నిల్వలను సమృద్ధిగా ఉంచడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో రక్తం అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి అనే సందేశంతో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com